News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :111 | ఖమ్మం | శనివారం, జూన్ 7, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## హైదరాబాద్ నాలాలపై కొరడా

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ 'స్పెషల్ ఆపరేషన్'



- హైదరాబాద్ నగరంలోని నాలాలపై ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం
- వచ్చే నాలుగు నెలల పాటు ఈ అంశంపైనే ప్రధాన దృష్టి
- వరద నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేకంగా అధ్యయనం
- నాలాలు, నీటి వనరుల ఆక్రమణలపై కఠిన చర్యలు ఖాయం

హైదరాబాద్ నగరంలో నాలాల సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నాలాలపై జరుగుతున్న ఆక్రమణలను అరికట్టేందుకు, ఇప్పటికే ఉన్న వాటిని తొలగించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టనున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ మేరకు నగరంలోని నాలాలపై ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. రాబోయే నాలుగు నెలల పాటు నాలాల అంశంపైనే పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించనున్నట్లు కమిషనర్ రంగనాథ్ వివరించారు. ముఖ్యంగా నగరంలో వరద నీరు తరచుగా నిలిచిపోయే

వివరాలు 2లో..

# బీఆర్ఎస్ అంటే 'దెయ్యాల రాజ్య సమితి'



ఆలేరులో రూ.1500 కోట్ల అభివృద్ధి పనులను

ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

- పార్టీలో దెయ్యాలు చేరారని ఆ పార్టీ నాయకురాలే చెప్పారన్న ముఖ్యమంత్రి
- జైలు నుంచి బయటకు వచ్చి తొడగొట్టి చెప్పాను: ఆలేరు సభలో రేవంత్ రెడ్డి
- యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చామని వెల్లడి
- 60 కిలోల బంగారంతో యాదగిరిగుట్ట ఆలయ గోపురం నిర్మాణం
- మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం.. అడ్డుకుంటే ఊరుకోం అని హెచ్చరిక

నన్ను జైలుకు పంపిన వారిని గద్దె దించుతానని శపథం చేశానని, ఆ విధంగా తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆలేరు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, "నాకు ఇతర కోరికలేమీ లేవు. నన్ను జైలుకు పంపిన వ్యక్తిని పదవి నుంచి తొలగించాలనుకున్నాను. పట్టుదలతో వారిని గద్దె దించడమే కాకుండా, ఆ కుర్చీలో కూడా కూర్చున్నాను. నా జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నాను. ఇకపై మీ (ప్రజలు) లక్ష్యాలను నెరవేర్చడానికే ఒక సోదరుడిగా కష్టపడతాను. నన్ను జైల్లో పెట్టిన వ్యక్తిని పడగొడతానని జైలు నుంచి బయటకు వచ్చిన రోజే తొడగొట్టి చెప్పాను" అని గుర్తు చేసుకున్నారు.





## కేటీఆర్‌కు సుప్రీంకోర్టు షాక్: నోటీసులు జారీ చేసిన అత్యున్నత న్యాయస్థానం

- బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై రూ.25 వేల కోట్ల అవినీతి ఆరోపణల వ్యవహారం
- కాంగ్రెస్ నేత ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ
- కేటీఆర్‌కు అనుకూలంగా గతంలో హైకోర్టు తీర్పు... సుప్రీంలో సవాలు చేసిన సుగుణ
- నాలుగు వారాల్లో సమాధానం చెప్పాలని కేటీఆర్‌కు ధర్మాసనం ఆదేశం



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 వేల కోట్ల అవినీతికి పాల్పడిందంటూ గతంలో తీవ్ర ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈ ఆరోపణలకు సంబంధించి ఆయనపై నమోదైన కేసులో ఈ పరిణామం చోటుచేసుకుంది.దకాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన అవినీతి

వివరాలు 2లో..

## ఏఐలో నైపుణ్య శిక్షణ కోసం 'ఎన్ విడియా'తో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం



- ఏఐలో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు మంత్రి నారా లోకేశ్ కృషి
- ఏఐ వర్సిటీ దిశగా కీలక అడుగులు
- నారా లోకేశ్ సమక్షంలో కీలక ఒప్పందం

దేశంలోనే ఏఐ ఆధారిత పరిశోధన, నవీన ఆవిష్కరణలు, నైపుణ్య అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగ్రామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) యూనివర్సిటీ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఏఐలో యువతకు నైపుణ్య శిక్షణ సహా ఏఐ యూనివర్సిటీ

వివరాలు 2లో..

## ఏపీ మద్యం కేసు.. కీలక విచారణ వాయిదా

- ఏపీ మద్యం కేసులో ఈ వారం జరగాల్సిన విచారణ వాయిదా
- ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసిన విజయవాడ కోర్టు
- ఈడీ, ఏసీబీ వంటి దర్యాప్తు సంస్థల విచారణ మరింత వేగవంతం



ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తున్న మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వారం జరగాల్సి ఉన్న కోర్టు విచారణ మరోసారి వాయిదా పడింది. బెయిల్ ఇవ్వాలని నిందితులు దాఖలు చేసిన పిటిషన్లపై విజయవాడ కోర్టులో విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు

## అంతా కేసీఆరే.. నాదేం లేదు..

### కాళేశ్వరం కమిటీతో ఈటల రాజేందర్

- అంచనా వ్యయం 82 వేల కోట్ల నుంచి ఎందుకు పెంచారో తెల్వదు
- కేబినెట్ కు బాస్ కేసీఆర్.. కేబినెట్ అప్రూవల్ మేరకే ప్రాజెక్టు ఎక్కడ కట్టాలన్నది ఆర్థికశాఖకు సంబంధం లేదు
- మంత్రి వర్గం ఆమోదంతోనే మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం నిర్మాణం
- టెక్నికల్ టీమ్, ఎక్స్పర్ట్ కమిటీల సూచన మేరకే ప్రాజెక్టు షిఫ్ట్ చేశాం
- బడ్జెట్ సరిపోదనే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేసి లోన్లు తీసుకున్నం
- కాళేశ్వరం కమిషన్ విచారణలో మాజీ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్



హైదరాబాద్: రాష్ట్ర కేబినెట్ అప్రూవల్ మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైనింగ్ చేసినట్టు మాజీ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ చెప్పారు. కేబినెట్ కు బాస్ కేసీఆర్ అని.. ఆయన సూచన మేరకే కేబినెట్ నిర్ణయాలు ఉంటాయని అన్నారు. ఆయన ఇవాళ కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యారు. కమిషన్ మొదట నిజమే చెబుతానని ఈటల తో ప్రమాణం చేయించింది. అనంతరం విచారణ ప్రారంభించింది. ఎప్పటి నుంచి ఎప్పటి వరకు ఆర్థిక మంత్రిగా పనిచేశారని ప్రశ్నించగా.. 2014 జూన్ నుంచి 2018 డిసెంబర్ 18 వరకు పని చేశానని చెప్పారు. కాళేశ్వరం మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం నిర్మాణం ఎవరు నిర్ణయం తీసుకున్నారని అడగగా.. కేబినెట్ లో నిర్ణయం తోనే నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ప్రాజెక్టు షిఫ్టింగ్, రీ డిజైనింగ్ పై కమిషన్ ప్రశ్నించగా.. టెక్నికల్ టీమ్, ఎక్స్పర్ట్ కమిటీ ల సూచన మేరకే షిఫ్ట్ చేసినట్టు తెలిపారు. తుమ్మల, ఈటల, హరీశ్ రావులతో

వివరాలు 2లో..

## అప్పుడు మోసం చేసి.. ఇప్పుడు నాటకాలు

- బీఆర్ ఏఎస్ టైంలో ఏపీకి 1,254 టీఎంసీల కృష్ణా నీళ్లు
- ప్రతి రోజూ 3 టీఎంసీలు తరలించింది కేసీఆర్
- రాయలసీమ లిఫ్ట్ తెలంగాణకు మరణశాసనం
- ఆ ప్రాజెక్ట్ టెండర్లు పూర్తి అయ్యేవరకు కావాలనే అపెక్స్ కౌన్సిల్ కు వెళ్లలే
- జగన్ తో అలయ్ బలయ్ చేసుకొని జలదోపిడీకి సహకారం
- కాళేశ్వరం కట్టకుంటే కృష్ణా ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవి
- బనక చర్లతో తెలంగాణకు అన్యాయంపై పోరాడుతం
- జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ రూల్స్?కు విరుద్ధం
- ఏపీ ఉల్లంఘనలు వివరిస్తూ కేంద్రానికి లేఖలు రాశాం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిట్ చాట్



హైదరాబాద్: బీఆర్ఎస్ నేతలు అప్పుడు కృష్ణా జలాల విషయంలో అన్యాయం చేసి.. ఇప్పుడు నాటకాలు ఆడుతున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి ఏపీలో తెలంగాణ వాటా 724 టీఎంసీలు ఏపీకి వెళ్లాయని, బీఆర్ఎస్ హయాంలో అంతకన్న ఎక్కువగా 1,254 టీఎంసీ లు కృష్ణా నీళ్లను ఆంధ్రప్రదేశ్ కు తరలించారని ఆరోపించారు. ఇవాళ సెక్రటేరియట్ లో మంత్రి చిట్ చాట్ చేశారు. రాయలసీమ లిఫ్ట్

వివరాలు 2లో..

## బనకచర్ల ప్రాజెక్టుకు త్వరలో టెండర్లు



- జలవనరుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- బనకచర్ల ప్రాజెక్టు భూసేకరణకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచనలు
- బనకచర్లను అంగీకరించేది లేదంటున్న తెలంగాణ ప్రభుత్వం

వివరాలు 2లో..

# పల్లెర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం

● మాజీ జెడ్పిటిసి కొడి త్యాల నరేందర్ గుప్తా ఆధ్వర్యంలో



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలం పల్లెర్ల గ్రామంలో ఈరోజు ఘర్షకోట శ్రీనివాస్ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో దూసుకుపోతుంది ఇందిరమ్మ లబ్ధిదారులకు రేపు జరగబోయే మీటింగ్లో లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేస్తారు అని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ వస్తువుల ఎల్లయ్య మరియు ఏలూరు సుదర్శన్ గ్రామ పంచాయితీ సెక్రెటరీ నరేష్ బండి మల్లేష్ ఉప్పర బోయిన దుర్గయ్య మేడి శ్రీనివాస్ కొమ్ము సంతోష్ కుమార్ బ్రహ్మచారి తదిరులు పాల్గొన్నారు

# ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో లో బడిబాట గ్రామసభ సమావేశం





**సీకే న్యూస్ జూన్ 6 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థానిక ధర్మసాగర్ లో బడిబాట గ్రామసభ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశంలో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలల,ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామంలోని 10 సెంటర్ల అంగన్వాడి ఉపాధ్యాయులు ,స్వయం సహాయక బృందాల బాధ్యులు పాల్గొన్నారు. ధర్మసాగర్ గ్రామంలోని అన్ని వార్డులలో గల బడి ఈడు పిల్లలను గుర్తించి రెండున్నర సంవత్సరాల నుండి ఐదేళ్ల లోపు పిల్లలని వారి ఇంటి సమీపాన గల అంగన్వాడి కేంద్రంలో ,ఐదు నుండి తొమ్మిది సంవత్సరాల పిల్లల్ని వారి ఇంటి దగ్గరలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ,10 నుండి 15 సంవత్సరాల పిల్లల్ని వారి ఇంటికి దగ్గరలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు ,గ్రామ విద్యా విద్యాభిమానుల సహకారంతో పాఠశాల ఉపాధ్యాయుడు, అంగన్వాడీ టీచర్లు ఇంటింటి సర్వే నిర్వహించి బడిబయట పిల్లల్ని గుర్తించి గ్రామంలోని అన్ని అంగన్వాడి సెంటర్లలో , ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ,అలాగే 15 సంవత్సరాల పై చిలుకు ఉన్న డ్రాప్ అవుట్ పిల్లల్ని మండల కేంద్రంలోని ఓపెన్ స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్చి చదువుకునేలా ప్రోత్సహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రధానోపాధ్యాయులు వెంగళ మురళి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో పిల్లల సంఖ్య పెరిగేలా , సర్వతో ముఖాభివృద్ధికి , గుణాత్మక విద్యకు ఉపాధ్యాయులు వినూత బోధనా పద్ధతులతో ఎప్పటికప్పుడు తమ బోధనా పటిమను పెంపొందించుకోవాలని అన్నారు .

# ఘనంగా చేగూరు మల్లేశం జన్మదిన వేడుకలు.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 6.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామంలో గ్రామ అభివృద్ధి ప్రదాత,మన ప్రియతమ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, శ్రీ చేగూరి మల్లేశం గారికి జన్మదినం సందర్భంగా భువనగిరి జిల్లా ఏరియా హాస్పిటల్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది.. తదనంతరం %వీఖఖీ% ఫౌండేషన్ సంస్థలో కేక్ కట్ చేసి 100 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# మణుగూరు ఏరియా మనుగడకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

● కొత్త గనులతో పాటు ఉన్న గనులకు విస్తరణ అనుమతులు సాధించాలి.

● తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి వినతి పత్రం అందజేసిన ఐ ఎఫ్ టి యు నాయకులు యస్ డి నా సర్ పాషా.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 06,**మణుగూరు ఏరియా మనుగడకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలనీ దీనికై కొత్త గనులతో పాటు ఉన్న గనులకు విస్తరణ అనుమతులు సాధించాలనీ కోరుతూ శుక్రవారం నాడు హైదరాబాదు మినిస్టర్స్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి వినతి పత్రం అందజేసినట్లు గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు)రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా విలేకరులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితి ఇలాగే కొనసాగితే మరో మూడు ఏళ్లకు మించి మణుగూరు మనుగడ ముందుకు కొనసాగదని కొత్త గనులకు అనుమతులు రాకపోయినా మణుగూరు ఓసి విస్తరణ పనులు నిలిచిపోయినా మణుగూరు ఏరియా భవిష్యత్తు ప్రశ్నార్థకం కానున్నదని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని మణుగూరు ఓసి విస్తరణలో ఎదురవుతున్న ఆటంకాలను అధిగమించాలని రైతుల న్యాయమైన డిమాండ్ పరిష్కరించి గ్రామ సభలు విజయవంతం అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన కోరారు. అలాగే సింగరేణి వ్యాప్తంగా కొత్త బొగ్గు గనులు ప్రారంభం కాకపోతే తెలంగాణ వెలుగు రేఖ దక్షిణాది పరిశ్రమల ఆయువుపట్టు ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న సింగరేణిపై నీలిమబ్బులు కమ్ముకొను న్నాయని సింగరేణి పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కృషి చేయాలని కోరారు. విషయాన్ని ఎంతో ఓపికగా విని సానుకూలంగా



స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల వద్దకే భూభారతి,



● కలెక్టర్ రాహుల్ రాజ్

**జూన్ 06 (సీ కే న్యూస్) చేగుంట** : చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శుక్రవారం నాడు అనంతసాగర్ గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రైతుల దరఖాస్తులను పరిశీలించినారు. ఎక్కువ దరఖాస్తులు ప్రభుత్వ భూముల కొనుగోలు సంబంధించి ఉండడంతో అర్జిదారులతో ముచ్చటించారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూముల కొనుగోలు అమ్మకాలు జరుగరాదని, ఇట్టి దరఖాస్తుల వివరాలు ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. ప్రభుత్వ తదుపరి ఉత్తర్వుల మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలిపారు. రైతులు తమ భూసమస్యల పరిష్కారం కోసం అర్జీలను సమర్పించినట్లయితే, ఇట్టి అర్జీలను పరిశీలించి, నిబంధనల మేరకు భూ సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి అనంతసాగర్ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో టీం 2 %ఖ% స్వప్న , %=×% లు జయభారత్ రెడ్డి , సర్వేయర్ రవీందర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి ,తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# సింగారం గ్రామంలో ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య పుట్టినరోజు సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి చీరల పంపిణీ



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :ఆత్మకూరు మండల పరిధిలోని సింగారం గ్రామంలో ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు . అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామ పంచాయతీ సిబ్బందికి చీరలను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జామ యాదయ్య , కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి , గ్రామశాఖ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేష్ , యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు , మాజీ వార్డు సభ్యులు అంబటి రవి కిరణ్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేవరపల్లి ప్రభాకర్ రెడ్డి , పంజాల కనకయ్య , పంజాల భద్రాద్రి , దాసరి నాగరాజు , వల్లాల అనిల్ , సిద్దులు , గ్రామశాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెంగోజు రామాచారి , వి బి కే వనిత , ఫీల్డ్ అసిస్టెంట్ పంజాల నాగమణి , ఆశా కార్యకర్త వన్నాల లక్ష్మీ , గ్రామ పంచాయతీ సిబ్బంది శ్రీను , రాజయ్య , మహిపాల్ , పద్మ , లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు .

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలి...

● ఈ విద్యా సంవత్సరం నుండి నవోదయ విద్యాలయం ప్రారంభం..

● బడిబాట గ్రామ సభలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), జూన్ 06,** పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చేర్పించి వారికి బంగారు భవిష్యత్తును కల్పించడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, అనవసరంగా డబ్బులు ఖర్చు చేసి విద్యను కొనుక్కోవలసిన అవసరం తల్లిదండ్రులకు లేదని సూచించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లను చేర్పించి వాటిని బలోపేతం చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచిత వైద్య పరీక్షలు, అత్యున్నత విద్యార్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని కలెక్టర్ తెలిపారు.

ఈ విద్యా సంవత్సరం కరకగూడెంలోని జవహర్ నవోదయ విద్యాలయాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రారంభోత్సవానికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, వేరువేరు ప్రదేశాల నుండి ఈ విద్యాలయానికి విద్యార్థులు ప్రవేశం పొందుతారు కావున వారిని కూడా మన సొంత పిల్లల్లాగానే ఆదరించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని, నవోదయ విద్యాలయం ద్వారా దేశంలోనే అత్యంత నాణ్యమైన విద్యను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థినీ విద్యార్థులకు అందుబాటులోకి రావడం మన జిల్లా అదృష్టమని కలెక్టర్ అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటు జరుగుతున్న పనులను పరిశీలించి, జూన్ 12 నాటికల్లా అన్ని రకాల పనులు పూర్తిచేసి పాఠశాల ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కరకగూడెం తాసిల్దార్,జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ నాగరాజు శేఖర్, కరకగూడెం మండల విద్యాధికారి మంజుల, విద్యాశాఖ ఇంజనీరింగ్ డీఈ, ఏఈ, మండల సమాఖ్య సభ్యులు మరియు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలలో బడిబాట గ్రామసభ, వడియారంలో

● బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి.ఎంపీడీవో చిన్నారెడ్డి



**జూన్ 06 (సీ కే న్యూస్) చేగుంట**

మండలంలోని వడియారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామసభ జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వపరంగా అన్ని మౌలిక సదుపాయాలను సమకూరుస్తున్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చదివించాలని, నాణ్యమైనటువంటి విద్యను పొందాలని సూచించారు.

ఉన్నత పాఠశాల హెచ్.ఎమ్. లీలావతి విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించినట్లయితే భవిష్యత్తులో అనేక ప్రయోజనాలు పొందుతారని పేర్కొన్నారు.

స్థానిక ప్రాథమిక పాఠశాల హెచ్.ఎమ్. సిద్ధిరాములు మాట్లాడుతూ విద్యార్థులను ప్రయోజకులుగా చేయడానికి పునాది "ప్రాథమిక విద్య" అని పేర్కొంటూ తమ పాఠశాలలో ఆటపాటల ద్వారా గుణాత్మక విద్య అందిస్తున్నామని, చదవడం-రాయడంతో పాటు గణితంలో చతుర్విధ ప్రక్రియలను సులభంగా నేర్చుకుంటారని తెలియజేశారు.

బడిబాట గ్రామసభలో ఉన్నత పాఠశాల సిబ్బంది, ప్రాథమిక పాఠశాల సిబ్బంది, గ్రామ కార్యదర్శి, ఆదర్శ పాఠశాల చైర్మన్, అంగన్వాడి కార్యకర్తలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలంపల్లి లో బడిబాట గ్రామ సభ ఏర్పాటు

● మీ పిల్లల భవిష్యత్తు మీ చేత్తులో హెడ్మాస్టర్, శ్రీనివాస్



**జూన్ 06 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు బడిబాట కార్యక్రమంలో భాగంగా పోలంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరినీ, బడిలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలను సంరక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని అందరూ కచ్చితంగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడిబాట అనేది పిల్లలకు విద్యను అందుబాటులోకి తీసుకురావడం ప్రధాన లక్ష్యం, పిల్లలను ఇంటిలో నుంచి పాఠశాలకు తీసుకురావడం పాఠశాలలో పిల్లలకు చదువుతోపాటు, మంచి భోజనం, కూడా ప్రభుత్వమే, %అ% ఇవ్వనుంది మీ పిల్లల భవిష్యత్తు మీ చేతిలో ఉంది కాబట్టి, పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో చేర్పించాలని, వారు కోరారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్రవంతి ఉపాధ్యాయులు సంతోష్ రాణి, అంగన్వాడి టీచర్ మమత, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కొండి మల్లేశం, పులిమామిడి రాజు, ఐలయ్య, యాదగిరి, దశరథ, బాలకృష్ణ, స్వామి, జి సత్తయ్య, సత్యం, కొమరయ్య, సత్తయ్య, దుర్గమ్మ, భారతి, దేవమ్మ, లక్ష్మీ, చిన్న లక్ష్మి, శ్యామమ్మ, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు

# లాయర్ల కోసం యూనిఫామ్ క్లాత్ ల అందజేత



సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రజా సేవలో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని.. వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. జూనియర్ లాయర్లు, న్యాయవాదుల కోసం యూనిఫాం క్లాత్ ను సిద్ధం చేశారు. ఈ క్రమంలో శుక్రవారం ఒక్కొక్కరికీ రెండు జతల చొప్పున యూనిఫామ్ క్లాత్ ను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఎంపీ క్యాంప్ కార్యాలయంలో.. న్యాయవాద సొసైటీ బాధ్యులు కే.రాజశేఖర్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఖమ్మం, అశ్వారావుపేట, సత్తుపల్లి, మధిర ప్రాంతాల లాయర్లు, జూనియర్లకు ఒక్కొక్కరికీ రెండు జతలు చొప్పున అందజేస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా అన్నదానం



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జూన్ 06 : ముస్లిం నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు యాసిన్ బాబ్జి , బక్రీద్ సందర్భంగా వివేకానంద అనాథ ఆశ్రమంలో ఆశ్రమ వాసులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాసిన్ బాబ్జి మాట్లాడుతూ, ఖురాన్ ప్రకారం నిరు పేదలకు సహాయం చేయాలి, ఆ ప్రకారం రంజాన్ ,బక్రీదులకు వివేకానంద సంస్థ ద్వారానే అన్నదానాలు నిర్వహిస్తున్నామని, వివేకానంద సంస్థ వారు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు మాకు ఆదర్శమని తెలియజేశారు. ఈ సందర్భంగా వివేకానంద సంస్థకు నిత్యం సహాయం అందిస్తున్న బాబ్జి ని ఘనంగా సత్కరిస్తూ, అభినందనలు తెలియజేస్తూ బహుమతి అందించిన వివేకానంద సంస్థ సభ్యులు.

# కాశ బోయిన బ్రదర్స్ ఆహ్వానాన్ని గౌరవించి వారి స్వగృహమునకు విచ్చేసిన, నీలంమధు

జూన్ 06 (సీ కే న్యూస్) చేగుంట: చేగుంట మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన కాశబోయిన బ్రదర్స్ గత కొంతకాలంగా ములుగు మండలంలోని వంటి మామిడి గ్రామం లో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు నీలం మధు ముదిరాజ్ సేవలకు ఆకర్షితులై, వారిపై ఉన్న అభిమానంతో గత కొంతకాలంగా ఎన్.ఎం.ఆర్ యువసేనలో చేరి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ,సోషల్ మీడియా సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టి ఎన్.ఎం.ఆర్, యువసేనను పలు జిల్లాలకు విస్తరింప చేస్తు నీలం మధు ముదిరాజ్ మీద ఉన్న అభిమానాన్ని చాటుకుంటున్నారు, ఈరోజు నీలం మధు ముదిరాజ్ పర్యటన సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ మండలంలో మరియు మర్కుక్ మండలంలో నూతనంగా నిర్మించి ప్రతిష్టించిన శ్రీశ్రీ పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని వెళుతూ ,ములుగు మండలంలోని వంటిమామిడి గ్రామంలోని కాశ బోయిన బ్రదర్స్ (కాశబోయిన స్వామి ,నవీన్ ,శేఖర్ ) వారి ఆహ్వానంతో వారింటికి విచ్చేశారు, ఆహ్వానితులు నీళ్ల మధు ముదిరాజ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ తలారి బిక్షపతి ముదిరాజ్, వంటిమామిడి ఏఎంసి ఎక్స్ డైరెక్టర్ శ్రీ నిమ్మకాయల గణేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# చేగుంట మండల ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్



జూన్ 06 ( సీ కే న్యూస్) చేగుంట: చేగుంట మండల ప్రజలందరికీ భక్తికి,త్యాగానికి,సహనానికి ప్రతీక 'బక్రీద్' ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్.

భక్తికి,త్యాగానికి,సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.భక్తి,శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. దైవ ప్రవక్త ఇబ్రహీంమహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని చెప్పారు. పేదల పట్ల జాలి,దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు చేగుంట మండల ప్రజలందరికీ ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

# ఇండోర్ లో జరిగిన జాతీయ విద్యా శాఖ కన్సల్టేటివ్ కమిటీ సమావేశానికి హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



సి కె న్యూస్ ప్రతినిధి:మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ లో గురువారం జరిగిన జాతీయ విద్యాశాఖ పరిధిలోని కన్సల్టేటివ్ కమిటీ సమావేశానికి ఆ కమిటీ సభ్యులైన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఎంపీ డాక్టర్ ప్రభ మల్లికార్జున్, రంజిత్ రంజన్ తో కలిసి చర్చించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ పాల్గొన్న ఈ సదస్సులో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల విద్య, ఉన్నత విద్య లలో మాతృ భాషల ప్రాధాన్యం అధికంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా.. సంబంధిత కమిటీకి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందేలా.. మన బోధనా విధానం ఉండాలని, నైపుణ్యాలను పెంపొందించాలని కోరారు. అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# బడిబాట బంగారు బాట , కర్నాల్ పల్లిలో



జూన్ 06 (సీ కే న్యూస్) చేగుంట: చేగుంట మండల్ కర్నాల్ పల్లి లోనీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో బుధవారం నాడు బడిబాట గ్రామసభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టబోయిన సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటి వద్దనే పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుందని ఉచిత పాఠ్య పుస్తకాలను, నోటు పుస్తకాలను వర్కు బుక్కులను అందిస్తుందని, గ్రంథాలయ పుస్తక పఠనం, రెండు జతల ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజన పథకం వారానికి మూడుసార్లు గుడ్లు రాగి జావా ఇస్తూ పోషకాహారాన్ని అందిస్తుందని, త్రాగునీటి వసతి, టాయిలెట్స్,విశాలమైన మైదానం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే మెరుగైన విద్యా బోధన ఉన్నాయని ఇలా ప్రభుత్వము విద్యార్థుల చదువుకోసము ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుందని వాటిని వినియోగించుకొని ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఉపాధ్యాయుడు బాలచందర్ సార్ మాట్లాడుతూ మన గ్రామంలో ఉన్న పాఠశాలలో మీ పిల్లలను చదివించి మన పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఆ తర్వాత గ్రామంలో తిరుగుతూ బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి ప్రభుత్వాసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు.

## ఎమ్మెల్యే సొంగా . రోషన్ కుమార్

ఏలూరు చింతలపూడి నియోజకవర్గంలో సి కే న్యూస్ .:ఏలూరుజిల్లా చింతలపూడి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ మంజూరు, చేయించినట్లు శాసనసభ్యులు పేర్కొన్నారు .గురువారం హెచ్. డి. ఎస్ కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఆస్పత్రిలో ప్రసూతి సేవలు అందించడం శుభ పరిణామం అన్నారు.

ఆస్పత్రిలో చిన్న పిల్లల వైద్య నిపుణులు ,ఆర్థో తదితర స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని వైద్యులు వివరించడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు ఆసుపత్రిలో అందుతున్న సేవలు, అవసరాలు, కమిటీ పనితీరు, డాక్టర్లు మరియు సిబ్బంది పనితీరు మరియు వ్యాధుల వ్యాప్తి వాటిపై తీసుకోవాల్సిన నివారణ చర్యలు ప్రాతిపదికన పనితీరు మదింపు



జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

● నూతనోత్సాహంతో జయశంకర్ బడిబాట కార్యక్రమం




**మహబూబాబాద్ జిల్లా బయ్యారం సి కే న్యూస్** మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బి)లో శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామసభలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పోటీ ప్రపంచంలో విద్య యొక్క ఆవశ్యకతను ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర చారి చెబుతూ పాఠశాల యొక్క ప్రాముఖ్యతను పాఠశాలలో ఉండే నాణ్యమైన విద్యను, అలాగే తెలుగు,ఇంగ్లీష్ మీడియలలో బోధన.ఉన్నతమైనటువంటి విద్య అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉండడం ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణము, దుస్తుల పంపిణీతో పాటు పుస్తకాలు,నోట్ బుక్స్, పౌష్టికాహారం ఉచితంగా అందించడం విద్యార్థులకు వరమని తల్లిదండ్రులకు చెప్పారు. అనంతరం బడిబాట కార్యక్రమ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో.





**సి కే న్యూస్** శుక్రవారం రోజున బడి బాటలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర గూడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాల గూడూర్ ఎంపీపీ ఎస్ ఉన్నత పాఠశాల అయోధ్యపురం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ కలిసి గూడూరు గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రతిజ్ఞ గ్రామపంచాయతీ గూడూరు ఆవరణలో చేయడం జరిగింది ఈ బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూర్ మండల ఎంపీడీవో శ్రీ వీర స్వామి రావడం జరిగింది బడిబాటను ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని ప్రభుత్వ బడి అమ్మ ఒడి లాంటిదని ప్రభుత్వ పాఠశాలలో వారానికి మూడు గుడ్లు సన్న బియ్యంతో అన్నం ఉచిత పాఠ్య పుస్తకాలు నోట్ బుక్కులు అందించడం జరుగుతుందని అత్యున్నతమైనటువంటి అర్హతలు కలిగినటువంటి ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని ప్రైవేట్ బడుల మోజులో పడి డబ్బులు వృధా చేసుకోవద్దని అన్నారు. అందరు కలిసి బడిబాట ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హరిశంకర్ శరత్ బాబు శ్రీనివాస్ శ్రీధర్ రాజు అనిల్ కుమార్ యాక లక్ష్మి సులోచన ప్రమీల సంధ్యారాణి జయశ్రీ గూడూరు పంచాయితీ సెక్రెటరీ అశోక్ పాల్గొన్నారు.ధ

# ఎమ్మెల్యే సహకారం తో గుడికల్ చెరువుకు పులి కనుమ రిజర్వాయరు నీరు విడుదల.

● మున్సిపల్ కమీషనర్ ఎన్. గంగిరెడ్డి.



**సి కే న్యూస్ ఎమ్మిగనూరు జూన్ 06,**ఎమ్మిగనూరు శాసన సభ్యులు డా.బి.వి. జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు, పులి కనుమ రిజర్వాయరు నుండి కొత్త నీరు రావడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ ఎన్. గంగిరెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు మునిసిపల్ కమీషనర్ ఎన్ గంగిరెడ్డి గుడికల్ చెరువును, ఫిల్టర్ బెడ్ ను సందర్శించి క్లోరినేషన్ ప్రక్రియ తనిఖీ చేశారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ గుడికల్ చెరువుకు కొత్త నీరు చేరడం వలన త్రాగునీటి కి ఉపయోగించు వారు నీటిని కాచి, వడబోసిన తర్వాత త్రాగుటకు వినియోగించాలని, నీటిని వృధా కానివ్వకుండా పొదుపుగా వాడాలని సూచించారు.

# భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి చట్టం

● జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, సి కే న్యూస్** చౌటకూర్ మండలం, పోసానిపల్లి గ్రామం భూభారతి రెవెన్యూ సదస్సు ను జిల్లా కలెక్టర్ సందర్శించి నిర్వహణ తీరును శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రైతులతో మాట్లాడారు. భూభారతి విశిష్టతను తెలియజేశారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి,వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన,విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.భూభారతి చట్టం లో ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, అందుకు రెవిన్యూ అధికారులు రైతులకు పూర్తిగా సేవలను అందిస్తారని అన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

విద్యార్థులను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించాలి: జిల్లాలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చౌటకూర్ మండలం, పోసానిపల్లి గ్రామం నిర్వహించిన బడిబాట కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్ల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమని విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా సర్కారు బడుల్లో సౌకర్యాలను మెరుగుపరిచి ఊరు వాడ తిరిగి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యత ,ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలు గురించి, పాఠశాలల్లో కల్పించే మౌలిక వసతులు, విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫార్మ్, టెస్ట్ అండ్ నోట్ బుక్స్, అందించుట కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటూ సదుపాయాలు మెరుగుపరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని,బడిబాట కార్యక్రమంలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని సూచించారు. గ్రామ ప్రజలకు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడానికి ముందుకు రావాలని దీని ద్వారా విద్య యొక్క ప్రాముఖ్యతను పెంచడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్‌లతో ఆదివారం "యోగాంధ్ర" కార్యక్రమం....

● ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ .




**సి కే న్యూస్ ఎమ్మిగనూరు/జూన్:- 06,**ఆదోని మున్సిపల్ గ్రౌండ్‌లో ఈ ఆదివారం జూన్ 8వ తేదిన ఉదయం 7:00 సీనియర్ సిటిజన్‌ల వారితో ప్రత్యేకంగా నిర్వహించనున్న "యోగాంధ్ర" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని శుక్రవారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా వృద్ధులకు శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడేలా ఉద్దేశించబడింది. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలి అభివృద్ధికి ఇది దోహదపడుతుందని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులతో పాటు, స్వచ్ఛంద సంస్థలు, యోగా గురువులు, సామాజిక కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించాలని ఆయన కోరారు. పెద్ద ఎత్తున హాజరై యోగా ప్రయోజనాలను స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతి సీనియర్ సిటిజన్‌కి అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు మున్సిపల్, ఎంపీడీవో, వార్డ్/గ్రామ సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# కూతురు ప్రాణాలు కాపాడుకోవడం కోసం నిరుపేద కన్న తండ్రి ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు





**సి కే న్యూస్** గూడూరు మండల పరిధిలో ఎస్సీ కాలనీ పక్కనగల వడ్డెర కాలనీలోని వరికుప్పల దేవేందర్ తండ్రి బిక్షం కూతురు వరికుప్పల అక్షయ గత ఐదు సంవత్సరాల నుండి గుండె నొప్పితో బాధపడుతూ ఉండగా శుక్రవారం రోజున ఉదయం మొహం కడుగుతూ ఉండగా హఠాత్తుగా అక్షయ కళ్ళు తిరిగి కిందపడిపోయింది వెంటనే హుటాహుటిన అక్షయ తల్లిదండ్రులు అక్షయను హైదరాబాదులోని రెయిన్బో రోడ్ నెంబర్ వన్ హాస్పటల్ లో చేర్పించగా అక్షయ పరిస్థితి బాగోలేనందాని డాక్టర్లు తెలపగా అక్షయ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఎవరైనా తన కూతురు అక్షయను బ్రతికించుటకు ఆర్థిక సహాయం అందిస్తారని ఎదురుచూస్తున్నారు వరిగుప్పల దేవేందర్ చెప్పిన వివరాల ప్రకారం ఇప్పటివరకు దాదాపు 15 లక్షల రూపాయలు ఖర్చు చేశానని రోజుకు దాదాపుగా రెండు లక్షల నుండి రెండు లక్షల 50 వేల వరకు ఖర్చు అవుతాయని డాక్టర్ తెలిపారని ,పేద కుటుంబంలో పుట్టిన నాకు నా కూతురు అక్షయను బ్రతికించుటకు ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించగలరని వరికుప్పల దేవేందర్ ( పేరు : వరికుప్పల దేవేందర్, బ్యాంకు : SBI, అకౌంట్ నెంబర్ : 42903231373, IFSC కోడ్ : SBIN0064254 ) ప్రాధేయపడుతున్నారు


# మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించిన మాజీ సర్పంచ్ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్



**సి కే న్యూస్ :**గూడూరు మండల కేంద్రంలో యస్ సి కాలనీకి చెందిన హెచ్చు క్రిష్ణ ఇటీవల అనారోగ్యంతో మరణించగా అక్కడికి వెళ్ళి చిత్ర పటానికి పూలతో నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసి 50 కేజీల బియ్యం అందజేసిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ వారితోపాటు మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ హెచ్ సునీల్ నమిలి రమేష్ తూళ్ళ లక్ష్మణ్ ముక్తేశ్వర్ ప్రశాంత్ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# నర్సీపట్నం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉత్సాహంగా యోగాంధ్ర.




**నర్సీపట్నం సి కే న్యూస్** యోగాంధ్ర -2025 కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం పురపాలక సంఘము ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర అధ్యక్షతన శుక్రవారం ఉదయం స్థానిక శారదా నగర్ నలంద పాఠశాల ప్రాంగణములో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు, వారి కుటుంబ సభ్యులు మరియు బాల బాలికలతో కలిసి సుమారు 400 మందితో యోగా కార్యక్రమం యోగా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యోగా ప్రదర్శనలో మహిళలు ఉత్సాహంగా ఉదయం 6 గంటలకు చేరుకొని యోగా సాధన క్రమశిక్షణతో నేర్చుకోవడం జరిగింది. యోగా గురువు రాయపురెడ్డి శ్రీనివాసరావు గారు, ఆయుష్ వైద్యులు యశోదా దేవి మరియు వారి సిబ్బంది యోగా సాధన చేయించడం జరిగింది.

యోగా ప్రదర్శనలో పురపాలిక సంఘం సిబ్బంది, వార్డు సచివాలయల సిబ్బంది, మహిళా ఉద్యోగులు, మెప్మా టౌన్ మేనేజర్ రమా దేవి, రిసోర్స్ పర్సన్లు లుతదితరులు పాల్గొన్నారు
.

## హరివీరమల్లు పై రాజకీయ నీడ

చాలా కాలం తరువాత రాబోతున్న పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు గురించి ఫ్యాన్స్, సినీ లవర్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. సినిమా విడుదలకు ముందు టాలీవుడ్‌లో మొదలైన వివాదం చినికి చినికి గాలివానలా మారింది. దీనికి తోడు రాజకీయం సెగలు కక్కుతోంది. మరోవైపు హరిహర వీరమల్లు కోసం నిర్మాత నుంచి తీసుకున్న 11 కోట్ల రూపాయల అడ్వాన్స్‌ను పవన్ వెనక్కి ఇచ్చేశారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేసే క్రమంలో హరిహర వీరమల్లు సినిమాను టార్గెట్ చేస్తున్నారు వైసీపీ నేతలు. కొద్దిరోజుల క్రితం సినీ ఇండస్ట్రీలో చెలరేగిన వివాదాన్ని కూడా పవన్‌పై విమర్శలు చేసేందుకు వాడుకుంటున్నారు. సినిమా వాళ్లను జైల్లో వేస్తామని పవన్ బెదిరిస్తున్నారని.. ఇవి దివాళా రాజకీయాలు కావా అని మాజీమంత్రి పేర్ని నాని విమర్శించారు. పవన్ కళ్యాణ్ తన చెప్పుచేతల్లో ఉన్న మంత్రితో బెదిరింపులకు దిగుతున్నారని.. ఫ్లాప్ సినిమా కోసం ఇంత చేయాలా అంటూ విమర్శించారు.పవన్ కల్యాణ్ తనకు ఓటేసిన ప్రజలను పట్టించుకోకుండా తన సినిమాల గురించి ఆలోచిస్తున్నారని ఆరోపించారు మరో మాజీమంత్రి అంబటి రాంబాబు. హరిహరవీర మల్లు సినిమా ఐదేళ్లకు పైగా తీశారని.. అది నిర్మాతకు కనకవర్షం కురిపించాలంటూ సెటైర్లు వేశారు.మరోవైపు హరిహర వీరమల్లు చిత్రం ప్రీరిలీజ్ వేడుక వాయిదాపడింది. ఈ నెల 8న తిరుపతి ఎస్వీయూ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం జరగాల్సి ఉండగా అనివార్య కారణాలతో ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామని సినిమా యూనిట్ ప్రకటించిందిఇదిలా ఉంటే హరిహర వీరమల్లు కోసం తీసుకున్న పారితోషికాన్ని తిరిగి ఇచ్చేస్తున్నట్లు పవన్ ప్రకటించారు. 2020లో అధికారికంగా ఈ సినిమా మొదలు కాగా, సుదీర్ఘ కాలం సెట్స్‌పైనే ఉండిపోయింది. పవన్‌కల్యాణ్ రాజకీయంగా బిజీ కావడంతో సినిమా మరింత ఆలస్యమవుతూ వచ్చింది. ఇన్నేళ్ల పాటు సినిమా సెట్స్‌పైనే ఉండటంతో నిర్మాత ఏఎం రత్నంపై ఆర్థికంగా అదనపు భారం పడింది. ఈ విషయాలను తెలుసుకున్న పవన్‌కల్యాణ్ తాను అడ్వాన్స్‌గా తీసుకున్న పారితోషికం మొత్తాన్ని తిరిగి ఇచ్చేశారు.

## రేషన్ వద్దంటే నిత్యావసరాలు

రేషన్ సరకులు పక్కదారి పట్టకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే రేషన్ షాపుల్లోనే నేరుగా రేషన్ ఇస్తోంది. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రేషన్ బియ్యం వద్దు అన్న వాళ్లకు నిత్యవసర సరకులు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇలా చేయడం వల్ల బియ్యం పక్కదారి పట్టకుండా చూడొచ్చని భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో చాలా కాలం నుంచి రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న విషయం తెలిసిందే. ఎన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నా చట్టాల్లోని లోపాలని వినియోగించుకొని కేటుగాళ్లు తప్పించుకుంటున్నారు. వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేయడం వల్ల ఇలాంటి దందా విపరీతంగా పెరిగిపోయిందని ప్రభుత్వం షాపుల ద్వారా పంపిణీ చేపట్టింది. కానీ ఇలా పంపిణీ చేపట్టిన తొలి రోజే భారీ సంఖ్య రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు.రేషన్ బియ్యం మాఫీ వెనుకాల ఉన్న వారి ఎత్తులు ఒక రకంగా ఉంటే... రేషన్ బియ్యం అవసరం లేని వాళ్లు వాటిని అమ్ముతున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ మధ్య వివిధ ప్రాంతాల్లో తిరిగి ప్రజలతో మాట్లాడిన శాసనసభా కమిటీ కీలక సూచనలు చేసింది. ఆరోగ్యశ్రీ తోపాటు ఇతర ప్రభుత్వ పథకాల కోసం కొందరు రేషన్ కార్డు తీసుకుంటున్నారని తేలింది. అలాంటి వారికి రేషన్ అవసరం లేదని అందుకే వారు ఆ రేషన్ తీసుకొని అమ్మేయడమో లేదా రేషన్ డీలర్‌కు వదిలేయడంతో వాళ్లు అమ్ముకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికెట్టేందుకు కేవలం ప్రభుత్వ పథకాలు, ఆరోగ్యశ్రీ కోసమే రేషన్ కార్డు తీసుకుంటున్న వారికి వేరే కార్డు ఇస్తే సరిపోతుందన్నారు. ఆరోగ్య శ్రీకు వేరుగా కార్డు ఇస్తే వాళ్లకు రేషన్ కార్డు కట్ చేయవచ్చని తెలిపారు. ఫలితంగా రేషన్ పక్కదారి పట్టే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. వారి సూచనలు పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం నేరుగా రేషన్ కార్డు కట్ చేస్తే వ్యతిరేకత వస్తుందని ప్రత్యామ్నాయ ఆలోచన చేస్తోంది. అలాంటి వారందరి నుంచి ముందే సమాచారం సేకరించి వారికి నిత్యవసర సరకులు ఇవ్వబోతున్నారు. బియ్యం వద్దంటే వారికి కందిపప్పు, నూనెతోపాటు ఇతర సరకులు ఇస్తారు. దీని వల్ల ప్రభుత్వంపై భారం పడినప్పటికీ అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చని అంటున్నారు. నలుగురు ఉండే కుటుంబంపై ప్రభుత్వం బియ్యం ఇచ్చేందుకు దాదాపు వెయ్యి రూపాయలు ఖర్చు పెడుతుంది. అదే ఖర్చు నిత్యవసరాలు ఇవ్వగలిగితే వారికి కూడా మేలు జరుగుతుందని అంచనా వేస్తోంది. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పుడు అభిప్రాయసేకరణ చేసిన తర్వాత ఇంప్లిమెంట్ చేయనున్నారు. భవిష్యత్‌లో సన్నబియ్యం కూడా ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వంలో ఉన్నట్టుంది. అప్పుడు మాఫియా మరింత రెచ్చిపోతుందని ఇప్పటి నుంచే దాన్ని కట్టడి చేయాలనే ఆలోచన ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇక్కడ రేషన్ బియ్యాన్ని బ్లాక్‌లో కొంటున్న వాళ్లంతా వాటిని పాలిష్ చేసి విదేశాలకు ఎగుమతి చేసుకున్నారు.

## జగన్ కు జైలు తప్పదా

ఏపీలో విచిత్ర రాజకీయాలు నడుస్తున్నాయి. గతంలో తమిళనాడు మాదిరిగా ప్రతీకార రాజకీయాలకు చిరునామాగా ఏపీ మారుతోంది. తమిళనాడులో స్టాలిన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కొంత పరిస్థితి మారింది. అక్కడ ప్రభుత్వం మారిన ప్రతిసారి రాజకీయ ప్రత్యర్థులను వేధించడం పరిపాటిగా ఉండేది. దానికి బ్రేక్ వేశారు సీఎం స్టాలిన్. అయితే దురదృష్టవశాత్తు ఏపీలో మాత్రం ఆ పరిస్థితి ఎక్కువవుతోంది. అక్రమాస్తుల కేసుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. నెలలపాటు జైల్లో ఉండిపోయారు. అయితే తన అరెస్ట్ కు చంద్రబాబు కారణమని భావించిన జగన్మోహన్ రెడ్డి.. అదే చంద్రబాబును అక్రమాస్తుల కేసుల్లో అరెస్టు చేయించారు. 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంచగలిగారు. అయితే మొన్నటి ఎన్నికల్లో అదే ప్రభావం చూపించింది. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేయాలన్న డిమాండ్ అధికార పార్టీ నుంచి వినిపిస్తోంది.ప్రస్తుతం రాష్ట్రంలో మద్యం కుంభకోణం తో పాటు ఇతర కేసుల్లో వైసీపీ నేతలు అరెస్ట్ అయ్యారు. కొందరు బెయిల్ పై బయటకు కూడా వచ్చారు. అయితే మద్యం కుంభకోణంలో తదుపరి అరెస్ట్ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే ఈ కేసుల్లో కీలక నేతలు, అప్పటి సీఎం ఓ అధికారులు అరెస్ట్ అయ్యారు. తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం జోరుగా సాగుతోంది. సరిగ్గా ఇటువంటి సమయంలో ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ విషయంలో భిన్న కామెంట్స్ వ్యక్తం చేశారు. జగన్ అరెస్టు వీలు కాదని అర్థం వచ్చేలా మాట్లాడారు.కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో క్యాబినెట్ భేటీ నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పలు అంశాలను చర్చించి ఆమోదం పొందారు. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరుపై చర్చించారు. ఈ క్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ విషయాన్ని ప్రస్తావించారు. జగన్ అరెస్ట్ కోసం అంతా ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు. అయితే దీనిపై సీఎం చంద్రబాబు ఘాటుగా స్పందించారు. తనను అరెస్టు చేసినందున.. జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేద్దామంటే ఎలా అని ప్రశ్నించారు. సరైన ఆధారాలు, రుజువులు లేకుండా అరెస్ట్ జరగదని అర్థం వచ్చేలా మాట్లాడారు. నిందితులు, నేరచరితు ల తో రాజకీయంగా పోరాటం చేయాల్సి రావడం దురదృష్టకరమన్నారు. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని.. ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు తేల్చి చెప్పారు. తద్వారా ప్రతీకార రాజకీయాలు లేవని సంకేతాలు ఇచ్చారు.మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అరెస్టు కావాలని సగటు టిడిపి శ్రేణులు కోరుకుంటున్నాయి. ఇదే విషయంపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. చట్టం తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగుతుందని.. ఈ విషయంలో తొందరపాటు వద్దని అర్థం వచ్చేలా చంద్రబాబు మాట్లాడారు. అదే సమయంలో ప్రతీకార రాజకీయాలు ఉండవని సంకేతాలు ఇవ్వగలిగారు.

# ఏడాదిలో పూలెన్ని... రాళ్లెన్ని...

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సరిగ్గా ఏడాది అయింది న కనీ వినీ ఎరుగని మెజారిటీతో కూటమి అధికారం లోకి వచ్చింది.మొదటినుంచి చంద్రబాబు తీరు తెలిసిన వాళ్ళకి ఈసారి ఆయనలో ఒక డిఫరెంట్ బాడీ లాంగ్వేజ్ కనిపిస్తుంది. ఆయన తన మొఖంలోని ఫీలింగ్స్ కనిపించకుండా రాజకీయాల్లో చాలా జాగ్రత్తగా ఉండేవారు. కానీ ఈసారి ఆయన వీలైనంత ఎక్కువగా నవ్వుతున్నారు. ఏమాత్రం అవకాశం దొరికినా సామాన్యులతో కలిసి పోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది ప్రధానంగా ఆయనలో కనిపిస్తున్న మార్పు. తను బయటికి వస్తుంటే వీలైనంత తక్కువగా ఆర్భాటం ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. ప్రజలకు ట్రాఫిక్ పరంగా ఇబ్బందులు తనవల్ల కలగకూడదనే తాపత్రయం అడుగడుగునా కనిపిస్తుంది. అందుకే ఈసారి మహానాడు కూడా కడప నగరంలో జరిపినా వేదికను ట్రాఫిక్ కి ఏ మాత్రం ఇబ్బంది కలగకుండా ఊరికి 7 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేశారు. ఈ విషయంలో చంద్రబాబుకి ప్రజల నుంచి మంచి మార్కులు పడుతున్నాయి.టిడిపి రాజకీయ మొత్తం ప్రస్తుతం లోకేష్ చుట్టూనే నడుస్తుంది. ప్రభుత్వ పరంగానూ చిన్న బాస్ మాటే శిరధార్యం గా మారింది. అటు పార్టీ పైనా ఇటు పవర్ లోనూ లోకేష్ మరియు ఆయన టీం పూర్తిస్థాయిలో పట్టు బిగించింది. చంద్రబాబు సైతం భవిష్యత్తు నాయకుడిగా లోకేష్ ను ప్రమోట్ చేస్తున్నారు. ఢిల్లీలోని బిజెపి నాయకత్వం దాన్ని గుర్తించింది. లోకేష్ మంగళగిరిలో జరుపుతున్న ప్రజా దర్బార్ సక్సెస్ సాధించటంతో ఆయన జిల్లాల పర్యటనలోనూ దాని కంటిన్యూ చేస్తున్నారు. 2014 -19 మధ్య లోకేష్ ను ప్రధానంగా పారిశ్రామిక వర్గాలే కలుస్తూ ఉండేవి. ఈసారి సామాన్య ప్రజల్ని కలవడానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రత్యర్థులు కూడా చంద్రబాబు కంటే ఎక్కువగా లోకేష్ ను టార్గెట్ చేస్తున్నారంటే లోకేష్ పవర్ సెంటర్ గా ఏ స్థాయిలో ఉన్నారో అర్థమవుతుంది. అలాగే స్టూడెంట్స్ తో వీలైనంత ఎక్కువగా ఆయన మమేకం అవడానికి చూస్తున్నారు. విద్యా వ్యవస్థలో వీలైనంత మార్పులు తేవడానికి ఆయన గట్టిగానే ప్రయత్నిస్తున్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా తన ప్రాధాన్యత చూపిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి చేయడం వంటివి, అటవీ శాఖలో కుంకీ ఏనుగుల ను ప్రత్యేకంగా రప్పించడం వంటి కార్యక్రమాలతో మంచి పేరే తెచ్చుకుంటున్నారు. అయితే పొలిటికల్ గా మాత్రం ఆయన ఈ ఏడాదిలో తన స్టాండ్ మార్చుకున్నారు. పూర్తిస్థాయిలో సనాతన ధర్మం ఏజెండా గా కష్టపడుతున్నారు. ముఖ్యంగా తమిళనాడు రాజకీయాల్లోనూ తన ప్రభావం చూపించడానికి కొన్ని ప్రయత్నాలు చేశారు. మరో 15 ఏళ్లు కూటములోనే కొనసాగుతామని ఆయన స్పష్టత ఇచ్చేయడంతో ఆయన ఓకే అంటే జనసేనలో చేరడానికి చాలామంది రెడీగా ఉన్నారు. కానీ విషయంలో జనసేన ఆచితూచి వ్యవహరిస్తుంది. కేంద్రంలో కూటమి కీలకం గా మారడంతో అమరావతికి తగినన్ని ఫండ్స్ బానే తెచ్చుకుంటున్నారు. గత ఐదేళ్లు పాడుబడిన అడవిలా మారిన అమరావతి కి కొత్త కళ వచ్చింది. అమరావతి పనులను ఏజెన్సీలకు టెండర్లు ఇచ్చేంతవరకకూ ఏడాదిలో పనులు జరిగాయి. జరగాల్సింది చాలానే ఉంది.ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఐదేళ్లలో పోలవరం పూర్తి చేయాలని కష్టపడుతుంది కూటమి ప్రభుత్వం. ప్రజలు కూడా ఒక విధంగా చెప్పాలంటే కూటమి కి డెడ్లైన్ విధించినట్టే. దాంట్లో ఒక ఏడాది పూర్తయిపోవడంతో ఇంక నాలుగేళ్లు మాత్రమే సమయం మిగిలి ఉంది. పోలవరం పూర్తి చేయడంతో పాటుగా బనక చర్ల తో అనుసంధానం చేయాలని కొత్త ప్రాజెక్ట్ ని చంద్రబాబు అనౌన్స్ చేశారు. అది పూర్తయితే రాయలసీమ కూడా సస్య శ్యామలం అయినట్టే గత వైసిపి ప్రభుత్వం దెబ్బ తినడానికి అతిపెద్ద కారణం రోడ్లు. ఆ పరిస్థితి అర్థం చేసుకున్న కూటమి అధికారం లోకి వచ్చీ రాగానే రోడ్లపై పడ్డారు. ప్రస్తుతం ఏపీలో రోడ్లు ఓ దారి కయితే వచ్చాయి.

ఈ ఒక్క యాడదలోనే ఏపీకి 9 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను తెచ్చే ప్రయత్నం చేసామన్నారు కూటమి మంత్రి టీజీ భరత్. అలాగే అమరావతిలో క్వాంటం వ్యాలి ప్రాజక్ట్ ను భవిష్యత్తు గేమ్ చేంజర్ గా చెబుతున్నారు సీయం చంద్రబాబు. అలాగే అమరావతి వైజాగ్ మెట్రో లకు సంబంధించి కొన్ని కీలక నిర్ణయాలను త్వరలోనే అమలులో పెట్టి ప్రయత్నం చేస్తున్నారు. గత ఐదేళ్లు ప్రజలకు లేని స్వేచ్ఛను మేము ఇచ్చాము అంటున్నారు కూటమి నేతలు. స్వయంగా సీఎం చంద్రబాబు సహా ప్రభుత్వంలో ఉన్న నేతలందరూ ఇదే మాట చెబుతూ వస్తారు చెబుతూ వస్తున్నారు. ప్రజలపై వేధింపులు తమ పాలన తో తగ్గించామని క్లెయిమ్ చేసుకుంటున్నారు. ఓమేర గ్రామీణ ప్రజల్లో కూడా ఈ భావం ఉంది.ఇక ఈ ఏడాది పాదంలో కుటుంబ ప్రభుత్వం పై వెలుపడుతున్న విమర్శలు కూడా చాలానే ఉన్నాయి. క్షేత్రస్థాయిలో అభివృద్ధి కంటే తమను హింసించిన వైసీపీ నేతలు పైనే రివెంజ్ తీసుకునే పనిలో పడ్డారని విమర్శలు ప్రతిపక్ష పార్టీల నుంచి వినిపిస్తున్నాయి. ముఖ్యంగా రెడ్ బుక్కు రాజ్యాంగం అంటూ వారు చేస్తున్న ప్రచారం కొంతమేర ప్రభావం చూపుతోంది. అయితే ప్రజలు దీనిపై అంత పెద్దగా ఆసక్తి చూపడం లేదు. వారి దృష్టి అంతా డెవలప్మెంట్ మీదే ఉంది. వాలంటీర్లు వ్యవస్థను తొలగించిన తర్వాత దాన్ని డీల్ చేసిన విధానం సరిగా లేదనే. అభిప్రాయం చాలా మందిలో ఉంది. ఎన్నికల సమయంలో వాలంటీర్లు విధానాన్ని కొనసాగిస్తామని చెప్పినా పవర్ లోకి వచ్చాక మాత్రం మంగళం పాడేసారు.తిరుపతిలో ఆవు నెయ్యి కల్తీ జరిగినట్టు కూటమి చేసిన ప్రహసనం పెద్దగా వర్కౌట్ కాలేదు.

మరోవైపు రాజకీయంగా ఎలాంటి అవకాశం వచ్చినా దాన్ని బిజెపి తీసుకుపోవడం టిడిపి నేతలకు పార్టీ పరంగా అసహనం కలిగిస్తుంది. అలాగని ఏపీకి బిజెపి నుంచి ఇబ్బడి ముబ్బడి గా సహాయమూ లభించడం లేదన్న అభిప్రాయం చాలా మందిలో ఉంది. అలాగే కరెంటు బిల్లులు పెరిగిపోవడం ఆ నెపానన్ని గత వైసిపి పై వేయడం కూటమికి ఇబ్బంది కలిగించే అంశమే. అలాగే గంజాయి నేరాలు కూటమి పాలన లో కూడా తగ్గలేదనే అభిప్రాయం చాలా మందిలో ఉంది.

సూపర్ సిక్స్ అమలులో జరుగుతున్న జాప్యం కూడా కూటమి నేతలను ఇబ్బంది పాలు చేస్తోంది. ముఖ్యంగా తల్లికి వందనం, మహిళలకు ఫ్రీ బస్సు పథకాల అమలు కోసం జనం ఎదురుచూస్తున్నారు. ప్రతిపక్ష వైసిపి చేస్తున్న అతిపెద్ద తప్పు అసెంబ్లీకి వెళ్లకపోవడం అనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. మొత్తం రాష్ట్ర ప్రజల దృష్టిలో ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశాన్ని చేజేతులా వదులుకుంటుంది వైసిపి చాలామంది భావిస్తున్నారు. అలాగే ప్రభుత్వ విధానాల లోని తప్పిదాలను సమర్థవంతంగా తిప్పుకొట్టడంలో ఎక్కడో లోపం జరుగుతుంది అని విపక్ష పార్టీ కార్యకర్తలే అభిప్రాయపడుతున్న పరిస్థితి ఉంది. ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి ఎక్కువగానే బెంగళూరులో ఉంటున్నారు అన్న ప్రచారాన్ని కూటమి ప్రజల్లో బాగా ప్రచారం చేసింది. ఆయన అందుబాటులో ఉండరనే అభిప్రాయమే ఎక్కువ మందిలో ఉంది. నిజానికి రాజకీయాల్లో ఈ పరిస్థితి రివర్స్ ఉండాలి. ఇలా ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న కొన్ని తప్పిదాలు కూటమికి కలసివస్తున్నాయి.

# గులాబీ బాటలో జగన్ అన్న

జగన్మోహన్ రెడ్డికెసిఆర్ ను ఫాలో అవుతున్నారా? ఆయన సలహాలతోనే రాజకీయం చేస్తున్నారా? ఆయన మాదిరిగానే ఇంట్లో ఉండి క్యాడర్ తో ఆందోళనలు చేయిస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కూటమి ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమానికి జగన్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. కానీ ఆయన మాత్రం ఎంచక్కా బెంగళూరు ప్యాలెస్ కు వెళ్లిపోయారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సైతం కేసీఆర్ ఇదే ఫార్ములాను అనుసరించారు. క్యాడర్ను, తెలంగాణ ప్రజలను ఉద్యమంలోకి దించి తాను మాత్రం ఫామ్ హౌస్ లో ఉండి పోయేవారు. ఇప్పుడు జగన్ పరిస్థితి అలానే ఉంది. అధికారపక్షంపై పోరాటం చేయాలని క్యాడర్ ను పురమాయించి.. ఆయన మాత్రం బెంగళూరు వెళ్ళిపోయారు. వెన్నుపోటు హైలెట్స్ తో సాయంత్రం తీరిగ్గా ఓ వీడియో కూడా రిలీజ్ చేశారు. వెన్నుపోటు గ్రాండ్ సక్సెస్ అంటూ ట్వీట్ చేశారు. అయితే ఇది అచ్చం కెసిఆర్ స్ట్రాటజీ మాదిరిగా ఉందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.జగన్ ఏదైనా ప్లాన్ చేశారంటే అది పక్కాగా ఉంటుంది. ఇటువంటి ఆందోళనలు జరిపినప్పుడు తాను మాత్రమే ఉండేలా ప్లాన్ చేసుకునేవారు. తానే స్వయంగా చేయాలనే స్వభావం ఆయనది. సెల్ఫ్ ప్రొజెక్షన్ కోసం జగన్ ఎక్కువగా పరితపిస్తుంటారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతు దీక్ష, నిరుద్యోగుల దీక్ష వంటివి చేపట్టినప్పుడు ఇటువంటి దృశ్యాలే కనిపించేవి. పాదయాత్ర తో పాటు ఓదార్పు యాత్ర సమయంలో ఫోకస్ అంత తన చుట్టూనే ఉండేలా జాగ్రత్త పడేవారు. కానీ నిన్న జరిగిన వెన్నుపోటు దినంలో మాత్రం అంత డిఫరెంట్ గా కనిపిస్తోంది. కెసిఆర్ మార్కు పాలిటిక్స్ అంటూ తేడా చూసుకుంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఉద్యమ సమయంలో కెసిఆర్ ఇలానే చేసేవారు. తాను ఇంట్లో కూర్చుని నేతలతో పాటు క్యాడర్ కు టాస్కులు ఇచ్చేవారు. తెలంగాణ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేసీఆర్ కు సహకరించాయి. ఏపీలో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి పరోక్ష సాయం అందించారు కేసీఆర్. తెలంగాణ అసెంబ్లీ పోలింగ్ రోజున నాగార్జునసాగర్ ప్రాజెక్టు మీదకు ఏపీ పోలీసులకు పంపించి.. పరోక్షంగా కెసిఆర్ కు రాజకీయ లబ్ధి చేకూరేలా వ్యవహరించారు జగన్. కానీ ఆ ప్రయత్నం వర్కౌట్ కాలేదు. అయితే ఇప్పుడు ఇద్దరూ ప్రతిపక్షంలో ఉన్నారు. ఉమ్మడి శత్రువుగా చంద్రబాబు ఉన్నారు. చంద్రబాబు మీద కోపంతో జగన్కు బాగా దగ్గరయ్యారు కెసిఆర్. అప్పటినుంచి వారి మధ్య రాజకీయ బంధం కొనసాగుతూనే ఉందిప్రస్తుతం జగన్ మోహన్ రెడ్డికి సలహాదారులు లేరు. అందుకే కెసిఆర్ సలహాదారుడిగా



మారిపోయారు అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. రాజకీయ వ్యూహకర్తగా, చాణుక్యుడిగా కెసిఆర్ కు పేరు ఉంది. అయితే ఆయన తెలంగాణలో సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అందుకే కనీసం ఏపీలో తన మిత్రుడు జగన్ బలపడితే.. తాను బలపడతాను అన్న రేంజ్ కు వచ్చినట్లు తెలుస్తోంది. ఆపై మొన్నటికి మొన్న జగన్మోహన్ రెడ్డి తనకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని చెప్పుకొచ్చారు. పార్టీని కూడా నడపడానికి తన వద్ద డబ్బులు లేవని తేల్చేశారు. అయితే రాజకీయ సహచరులకు పార్టీలు నడిపేందుకు కేసిఆర్ ఆర్థిక సాయం చేస్తారన్న పేరు ఉంది. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన నేతలు తమ రాజకీయ అవసరాల కోసం కేసీఆర్ను ఆశ్రయిస్తారన్న టాక్ జాతీయస్థాయిలో ఉంది. ఇప్పుడు కూడా ఏపీలో జగన్మోహన్ రెడ్డికి తన విలువైన సలహాలతో పాటు ఆర్థిక సాయం అందిస్తున్నారని ప్రచారం అయితే జరుగుతోంది. నిన్నటి వెన్నుపోటు దినం లో జగన్మోహన్ రెడ్డి వ్యవహరించిన తీరు కేసీఆర్ కు అత్యంత దగ్గరగా ఉంది. దీంతో కెసిఆర్ ను జగన్ ఫాలో అవుతున్నారా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి.

# ఏపీలో తృప్తి క్యాంటీన్లు...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తృప్తి క్యాంటీన్లను ప్రారంభిస్తున్న సంగతి తెలిసిందే. తొలుత నెల్లూరులో ప్రారంభించిన తృప్తి క్యాంటీన్లకు మంచి ఆదరణ, స్పందన వస్తోంది. నెల్లూరులో మొదటి తృప్తి క్యాంటీన్‌ను మే నెల 5న మంత్రి నారాయణ ప్రారంభించారు. ఈ క్రమంలో ప్రభుత్వం విశాఖపట్నం, విజయవాడలో మరో ఆరు క్యాంటీన్లు ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా మహిళలు) సభ్యులకు ఉపాధి కల్పించడం కోసం ఈ క్యాంటీన్లను తీసుకొచ్చారు. పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు నుంచి పెట్టుబడి నిధి కింద రుణాలు అందిస్తారు.. వాటితో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తారు.ఇప్పుడు విశాఖపట్నంలో 4, విజయవాడలో 2 తృప్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నారు.. వీటికి కావాల్సిన కంటెయినర్లు, మిగిలిన ఏర్పాట్లు చేస్తున్నారు.ఒక్కో క్యాంటీన్ ఏర్పాటుకు దాదాపు రూ.13.50 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. నగరపాలక సంస్థ స్థలంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ క్యాంటీన్లు పెట్టుకోవచ్చు. స్థలానికి అద్దె చెల్లించాల్సిన అవసరం లేదు.. విద్యుత్ సరఫరా కూడా ఉచితంగా అందిస్తారు. ఈ క్యాంటీన్లు విజయవంతం అయితే మరిన్ని ప్రాంతాలకు విస్తరించే ఆలోచనలో ఉన్నారు అధికారులు.వీటితో పాటుగా ఈ ఏడాది మార్చి 8 నుంచి జూన్ 8 మధ్య కర్నూలులో 10, ఆదోనిలో 2, ఎమ్మిగనూరులో 1 తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నంద్యాల జిల్లాలో కూడా మరో 10 క్యాంటీన్లు ఏర్పాటు చేస్తారు. ఈ తృప్తి క్యాంటీన్లను నడిపేందుకు స్వయం సహాయక సంఘాల నుంచి ఒక్కో యూనిట్‌కు నలుగురు మహిళా సభ్యులను ఎంపిక చేస్తారు. ప్రభుత్వం 20 మీటర్ల పొడవు, 12 మీటర్ల వెడల్పుతో కంటెయినర్‌ను అందిస్తుంది. అలాగే క్యాంటీన్‌లో అందించే వంటకాలు, నిర్వహణపై శిక్షణ అందిస్తారు. అలాగే పర్యావరణానికి మేలు చేసేలా వంట చేయడానికి ఎలక్ట్రిక్ పరికరాలు.. పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ పవర్‌ను కూడా ఉపయోగిస్తారు.ఈ తృప్తి క్యాంటీన్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అందుబాటులో ఉంటాయి. అలాగే అనుభవజ్ఞులైన చెఫ్‌లు ఉంటారు.. అధికారులు ఎప్పటికప్పుడు అక్కడ అందించే ఫుడ్‌ను తనిఖీ చేస్తారు.. అవసరమైన సూచనలు చేస్తారు. ప్రజలకు సంతృప్తికంమైన భోజనం అందించి.. వారి నుంచి అభిప్రాయాలను తెలుసుకొని క్యాంటీన్లను సమర్థంగా నడిపిస్తారు. ఈ క్యాంటీన్లు నగరాలు, పట్టణ ప్రాంతాల్లోని ముఖ్యమైన కూడళ్లలో, హైవేలకు దగ్గరలో ఏర్పాటు చేస్తారు. ఇవి 24 గంటలు పనిచేస్తాయి. మొత్తం మీద తృప్తి క్యాంటీన్లలో రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటుంది.. విశాఖపట్నం, విజయవాడవాసులకు పండగే అని చెప్పాలి.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## పవన్ ఇమేజ్ పెరిగిందా? తగ్గిందా?
# తూకం ఎటు వైపు ఉందంటే?

జనసేన అధినేతగా జనంలోకి వచ్చి అధికారాన్నిచేపట్టిన పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈరోజుకు గత ఏడాది ఎన్నికల ఫలితాలు వచ్చాయి. జనసేనకు హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేటు వచ్చింది. ఇరవై ఒక్క అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ గెలిచారు. దాదాపు పదిహేడు శాతం ఓటు బ్యాంకును కూడా సొంతం చేసుకుంది. తర్వాత చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టారు. కీలకమైన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖతో పాటు తనకు అత్యంత ఇష్టమైన అటవీ శాఖను అడిగి మరీ తీసుకున్నారు. తనతో పాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు కేబినెట్ లో అవకాశం కల్పించారు.

**తనకు కేటాయించిన...**

తొలిసారి మంత్రి పదవి తీసుకోవడంతో కొన్ని రోజుల పాటు తనకు అప్పగించిన శాఖలపై పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి అధ్యయనం చేశారు. కేరళలో ఉన్న ఏపీకి చెందిన ఐఏఎస్ అధికారి కృష్ణతేజ్ ను తన టీంలోకి తెచ్చుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ఫోకస్ పెట్టారు. గ్రామాల్లో రహదారులు, మంచినీటి సమస్యలను ప్రధానంగా తొలగించేందుకు ఒకింత పవన్ కల్యాణ్ చేసిన ప్రయత్నాలు ఫలించాయని చెప్పాలి. పంచాయతీలకు నిధులు విడుదల చేయించడంలో పవన్ కల్యాణ్ సక్సెస్ అయ్యారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులను నిర్మించి అటవీ పుత్రులకు అండగా తాను ఉన్నానన్న భరోసాను పవన్ కల్యాణ్ ఇవ్వగలిగారు. ఇక ఏనుగుల దాడి నుంచి పంటలను రక్షించేందుకు కర్ణాటక నుంచి కుకీ ఏనుగులను తెప్పించడంలో కీలకంగా వ్యవహరించారు.

**మౌనంగా ఉండటం...**

ఇక ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో పవన్ కల్యాణ్ కొన్ని నిర్ణయాల పట్ల మౌనంగా ఉండటం, ప్రభుత్వాన్ని ప్రశ్నించలేకపోవడం ఒకింత ఆయన ఇమేజ్ ను డ్యామేజీ చేస్తుందనే చెప్పాలి. పవన్ కల్యాణ్ గతంలో ఎన్నడూ అధికారంలో లేకపోవడం, తాను పవర్ లోకి వస్తే ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై ప్రశ్నించే వారు ఎక్కువయ్యారు. ప్రశ్నించడానికే రాజకీయాల్లోకి వచ్చినట్లు తనకు తాను ప్రకటించుకున్న పవన్ కల్యాణ్ ప్రశ్నల గురించి మానేశారు. ఆయన ప్రభుత్వ నిర్ణయాలకు తలూపటమే ఇప్పుడు విమర్శలకు తావిస్తుంది. అమరావతి రాజధాని నిర్మాణానికి ఇస్తున్న ప్రాధాన్యత సమస్యల పరిష్కారానికి పాటుపడకపోవడంపై పవన్ మౌనాన్ని సోషల్ మీడియాలో చాలా మంది తప్పుపడుతున్నారు.

**ప్రభుత్వంలో ఉండి...**

నిజానికి ప్రభుత్వంలో ఉండి బహిరంగంగా విమర్శించడానికి అవకాశం లేదు. అంతర్గత సమావేశాల్లోనే తనకున్న అభ్యంతరాలను తెలియజేయాల్సి ఉంటుంది. చంద్రబాబు కేబినెట్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉండి బహిరంగంగా విమర్శలు చేస్తే అది ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుంది. ఎవరైనా ఇలాగేనే చేస్తారు. కానీ పవన్ కల్యాణ్ అంతర్గత సమావేశాల్లోనూ తలూపి రావడం వల్లనే ఈ విమర్శలు ఎక్కువయ్యాయని అంటున్నారు. ఆయన గత ఎన్నికల సందర్భంగా మాట్లాడిన మాటలు, ఇచ్చిన హామీలను ట్రోల్ చేస్తూ వైసీపీ నేతలు పవన్ కల్యాణ్ వెంట పడుతున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ నిజాయితీగా ఉన్నప్పటికీ, తన శాఖల విషయంలో మంచి పురోగతి సాధించినప్పటికీ ప్రశ్నించడం మానేసి ప్రజల్లో చులకనయ్యారంటున్నారు.

# ఇంట్లో మొక్కలు పెంచితే..
# బోలెడన్ని ప్రయోజనాలు

### గాలిని శుభ్రం చేసే శక్తి మొక్కలకు ఉంది
### వీటి నుంచి అదే పనిగా స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల
### ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం
### ఇంటి మొక్కలతో నాణ్యమైన నిద్ర, ఆరోగ్యం

కొందరు ఇంట్లో కొంచెం ఖాళీ స్థలం ఉన్నా దాన్ని మొక్కలతో నింపేస్తారు. పూల కుండీల్లో తమకు నచ్చిన మొక్కలను పెంచుకుంటూ, ప్రాణంగా చూసుకుంటారు. మొక్కలపై, పర్యావరణంపై ప్రేమతోనే అనుకోకండి. మొక్కలను పెంచడం వల్ల అదనంగా మనకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ మధ్య సోషల్ మీడియాలో ఒక అంశం తెగ ట్రెండింగ్ అయింది. కూలర్ లో నీళ్లు పోస్తున్న ఫొటోను పెట్టి.. 'మొక్కలకు నీళ్లు పోస్తే ఈ అవస్థ తప్పేదిగా' అంటూ క్యాప్షన్ పెట్టారు. ఇది చాలా మందిని ఆలోచింపచేసింది. ఇందులో నిజంగా ఎంతో అర్థం ఉండడంతో తెగ షేర్ కూడా అయింది. అవును నిజమే, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటికి నీళ్లు పోసి, అవి చెట్లుగా మారితే బతికి ఉన్నంత కాలం అవి మనకు నీడను ఇవ్వడమే కాదు. ఎంతో కాలుష్యాన్ని తగ్గిస్తాయి. వేడి నుంచి ఉపశమనాన్ని, పర్యావరణ కాలుష్యం నుంచి రక్షణనిచ్చే చెట్లకు ప్రాధాన్యం ఇవ్వడం చాలా అవసరం.



**వాయు నాణ్యత**

ఇంట్లో ఎయిర్ ప్యూరిఫయర్ అవసరం నేడు ఎంతో ఉంది. దీనికి కారణం వాయు, పారిశ్రామిక కాలుష్యం అధికం కావడమే. ఇంట్లో ఒక ప్యూరిఫయర్ ఉంటే ఎంత మేలు చేస్తుందో తెలియదు కానీ, ఒక్క చెట్టు ఉంటే అంతకంటే ఎక్కువ మేలు చేస్తుందని చెప్పొచ్చు. మొక్కలు సహజంగానే గాలిని ఫిల్టర్ చేసే సాధనాలు. గాల్లోంచి హాని కారకాలను తొలగిస్తాయి. ఇంట్లోని కుండీల్లో పెంచుకునే స్పైడర్ ప్లాంట్స్, పీస్ లిల్లీస్ తదితర మొక్కలు హానికారక టాక్సిన్లను తొలగిస్తాయి. ఇంట్లో గాలి నాణ్యతను పెంచుతాయి.

**ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం**

ఇంట్లో మొక్కలతో మరో ప్రయోజనం మనలో ఒత్తిడి తగ్గుతుంది.

ఆందోళన కూడా ఉపశమిస్తుంది. ఎందుకంటే మొక్కల నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల అవుతుంది. అది మనసుకు ఉల్లాసాన్నిస్తుంది. మొక్కలు చుట్టూ ఉంటే మరింత సమర్థవంతంగా పనిచేస్తారని, జ్ఞాపకశక్తికి చురుగ్గా మారుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడుపై మొక్కలు చూపించే సానుకుల ఫలితాలే దీనికి కారణం.

**వ్యాధి నిరోధక శక్తి**

ఇంట్లో పెంచుకునే మొక్కలతో వ్యాధి నిరోధక శక్తి బలపడుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మొక్కలు ఫైటోసైడ్స్ ను విడుదల చేస్తాయి. బ్యాక్టీరియా, వైరస్ పై పోరాడడంలో సాయపడే సహజ రసాయనం ఫైటోసైడ్స్.

**నాణ్యమైన నిద్ర**

మొక్కలు మన నిద్ర నాణ్యతను కూడా పెంచుతాయి. ఎందుకంటే మొక్కల నుంచి మనకు చక్కని ఆక్సిజన్ అందడం వల్ల నిద్ర నాణ్యత మెరుగు పడుతుంది. ఒత్తిళ్లు కూడా తగ్గుతాయి. కనుక మంచి నిద్ర సాధ్యపడుతుంది.

# రోజువారీ ఇవి అందేలా చూసుకుంటే..
# జుట్టు రాలడాన్ని నివారించవచ్చు!

### శిరోజాలకు పోషకాల అవసరం ఎంతో
### బయోటిన్, విటమిన్ ఈ, సీ, ఏ అందేలా చూసుకోవాలి
### ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తోనూ ప్రయోజనం



శిరోజాలు రాలిపోవడం వెనుక ఎన్నో కారణాలు ఉంటాయి. పోషకాలు లోపించొచ్చు. లేదంటే ఒత్తిడి, ఆందోళన కారణం కావచ్చు. హార్మోన్లలో మార్పులతోనూ శిరోజాలు రాలిపోయే సమస్య ఎదురవుతుంది. అయితే కారణాన్ని గుర్తిస్తే ఈ సమస్యను సులభంగానే నయం చేసుకోవచ్చు. నివారించలేని సమస్య ఇది కానే కాదు. ముఖ్యంగా శిరోజాలకు బలాన్నిచ్చే ముఖ్యమైన పోషకాలు కొన్ని ఉన్నాయి. వీటిని రోజువారీ ఆహారం రూపంలో అందేలా చూసుకోవాలి.

**బయోటిన్**

ఇది బీ 7 విటమిన్. ఇది లోపించడం వల్ల శిరోజాలకు బలం తగ్గుతుంది. బయోటిన్ లోపించినప్పుడు జుట్టు కుదుళ్లకు సరిపడా ఆక్సిజన్ సరఫరా కాదు. దీంతో జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. దాంతో జుట్టు రాలుతుంది. 18 ఏళ్లు నిండిన వారు ప్రతి రోజూ 30 ఎంసీజీ నుంచి 100 ఎంసీజీ వరకు బయోటిన్ అందేలా చూసుకోవాలి. బయోటిన్ కొంచెం ఎక్కువైనా మూత్రం ద్వారా విసర్జితం అవుతుంది.

**విటమిన్ ఏ**

సాధారణంగా విటమిన్ ఏ అంటే కంటి ఆరోగ్యానికే అనుకుంటుంటాం. కానీ, ఇది శిరోజాల ఎదుగుదలకూ ముఖ్యమే. విటమిన్ ఏ ఎక్కువైనా ప్రమాదమే. అందుకని రోజులో 900 ఎంసీజీ పరిమాణం మించకుండా విటమిమన్ ఏ తీసుకోవచ్చు. ఎక్కువ తీసుకుంటే అదనపు మొత్తాన్ని మన శరీరం మూత్రం ద్వారా బయటకు పంపలేదు. శరీరంలోనే నిల్వ చేసుకుంటుంది. కనుక మోతాదు మించకూడదు.

**ఐరన్**

మన శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ ను ఎర్ర రక్త కణాలు చేరవేస్తాయి. అప్పుడు జీవక్రియలు సాఫీగా నడుస్తాయి. కనుక ప్రతి ఒక్కరూ ఐరన్ లోపం లేకుండా చూసుకోవాలి. ఐరన్ లోపిస్తే జుట్టు కూడా రాలిపోతుంది. రోజులో పెద్దవారు గరిష్టంగా 45 ఎంజీ మించకుండా ఐరన్ అందేలా చూసుకోవాలి.

**ఒమెగా 3**

ఇవి మంచి కొవ్వులు. జుట్టు ఎదిగేందుకు సైతం ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉపయోగపడుతాయి. జుట్టు రాలిపోతున్న వారికి ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, 6 యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లను ఇచ్చి చూసినప్పుడు మంచి ఫలితాలు కనిపించాయి.

**విటమిన్ డీ**

విటమిన్ డీ లోపం అలోపీసియాకు దారితీస్తుంది. అంటే మహిళల్లో బట్టతలను ఇలా చెబుతారు. వెంట్రుకలకు సంబంధించి కొత్త ఫాలికల్స్ ఏర్పడడంలో విటమిన్ డీ ప్రభావం ఉంటుందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. పెద్దలు రోజువారీ 600 ఐయూల మేరకు విటమిన్ డీ అందేలా చూసుకోవాలి.

**విటమిన్ ఈ**

విటమిన్ ఈ కూడా జుట్టు ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరం. ఇది లోపించినా జుట్టు రాలిపోవచ్చని పలు అధ్యయనాలు వెల్లడించాయి. రోజువారీగా 3-4 ఎంజీ మేర తీసుకోవచ్చు.

**విటమిన్ సీ**

వ్యాధి నిరోధక శక్తిని విటమిన్ సీ పెంచుతుంది. చర్మం, శిరోజాల ఆరోగ్యానికి కారణమయ్యే కొల్లాజెన్ ను పెంచుతుంది. రోజులో 50-75 ఎంజీ మధ్య విటమిన్ సీని ఆహారం ద్వారా అందేలా చూసుకోవాలి. పోషకాల లోపం లేకుండా జాగ్రత్త పడిన తర్వాత కూడా జుట్టు రాలే సమస్య తగ్గకపోతే.. అప్పుడు వైద్యుల సలహా అవసరపడుతుంది.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
శనివారం | తెలంగాణ
7 జూన్ 2025
cknews@gmail.com

Follow: @cknews



నేహా ఖాన్ సమ్మర్ గ్లో అంతా

# టాలీవుడ్ లో అమ్మడు ఖాళీ అయినట్టేనా..?




చిలసౌ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రుహాని శర్మ ఆ సినిమాలో తన పాత్రతో చాలామంది ఆడియన్స్ కి దగ్గరైంది. ఆ సినిమా డైరెక్టర్ రాహుల్ రవిచంద్రన్ రుహానిని ఎలా ఆడిషన్ చేసి తీసుకున్నాడో కానీ ఆన్ స్క్రీన్ కాదు ఆఫ్ స్క్రీన్ కూడా రుహాని అలానే ఉంటుందా అనిపించేలా తన మ్యాజిక్ చూపించింది. ఐతే చిలసౌ తర్వాత హిట్ ఫస్ట్ కేస్ లో నటించిన అమ్మడు అది పర్వాలేదు అనిపించుకున్నా నెక్స్ట్ కథల ఎంపికలో కాస్త ట్రాక్ తప్పింది. డర్టీ హరి సినిమా చేసిన అమ్మడు ఆ తర్వాత పెద్దగా ఛాన్స్ లు అందుకోలేదు. అవసరాల శ్రీనివాస్ చేసిన నూటొక్క జిల్లాల అందగాడు చేసినా లాభం లేకుండా పోయింది. ఐతే రుహాని శర్మ సినిమాలైతే చేస్తుంది కానీ ఆమె పాపులారిటీ మాత్రం సంపాదించలేకపోయింది. హర్ చాప్టర్ 1, సైంధవ్, ఆపరేషన్ వాలెంటైన్, శ్రీరంగ నీతులు, లవ్ మీ ఇలా చెప్పడానికి కెరీర్ లో చాలా సినిమాలు ఉన్నాయి కానీ అందులో ఏది ఆమెకు సరైన గుర్తింపు తీసుకు రాలేదు.అంతేకాదు ఆమె గ్రాఫ్ ని పడిపోయేలా చేశాయి. ఐతే రుహాని శర్మ కాన్ఫిడెన్స్ మాత్రం ఎక్కడ లూజ్ అవ్వలేదు. అమ్మడు ఇప్పటికీ తనకు తగిన రోల్ పడితే సత్తా చూపిస్తా అనే అంటుంది. ఐతే తెలుగులో ఒకసారి కెరీర్ డౌన్ అయితే మళ్లీ ఊపందుకోవడం చాలా కష్టం. ఒకటి రెండు కాదు గత రెండేళ్లలో రుహాని చాలా సినిమాల్లో అసలేమాత్రం ఇంపార్టెంట్ లేని పాత్రలు చేసింది. అవన్నీ కూడా ఆమె కెరీర్ కి ఎసరు పెట్టేలా చేశాయి.ప్రస్తుతం అమ్మడు తమిళ్ లో మాస్క్ సినిమా చేస్తుంది. తెలుగులో లక్ కలిసి రాకపోయినా తమిళం లో అయినా అమ్మడి టాలెంట్ ని గుర్తిస్తారేమో చూడాలి. అమ్మడికి తెలుగు ఆఫర్లు ఇక కష్టమే అని చెప్పొచ్చు. తప్పకుండా రుహాని లాంటి యాక్టర్ కి మంచి పాత్రలు పడితే మాత్రం బాగుంటుందని ఆమెను ఇష్టపడే ఆడియన్స్ అంటున్నారు. మరి ఇప్పటికైనా రుహాని ప్రతిభని ఎవరైనా గుర్తిస్తారా లేదా అన్నది చూడాలి. ఐతే రుహాని కూడా చేస్తే హీరోయిన్ గానే చేస్తా లాంటి లెక్కలేమి లేకుండా వచ్చిన ప్రతి రోల్ చేస్తూ వచ్చింది. ఐతే అదే ఆమెను కెరీర్ లో వెనకపడేలా చేసిందని చెప్పొచ్చు.



దీపికా పిల్లి ఇన్‌స్టాగ్రామ్ లో క్యాజువల్ బ్లాక్ స్టైల్‌లో ఆనందాన్ని పంచింది

# పవన్ కళ్యాణ్ వల్ల శ్రీలీలకు ఇన్ని కష్టాలొచ్చాయా ?



రవితేజ హీరోగా వచ్చిన ధమాకా సినిమాతో ఒక్కసారిగా టాలీవుడ్ లో ఓవర్ నైట్ స్టార్ డం తెచ్చుకున్న బ్యూటీ శ్రీలీల. ఆ సినిమా సూపర్ డూపర్ హిట్ అయ్యాక ఆమెకు వరుస పెట్టి అవకాశాలు వచ్చాయి. రష్మిక, పూజా హెగ్డే లాంటి అప్పుడు ఫామ్ లో ఉన్న హీరోయిన్లకు సైతం శ్రీలీల గట్టి ఝులక్ ఇచ్చింది. నక్క తోక తొక్కాననే సంబరపడిపోయే లోపు వరుస ఫ్లాపులు ఆమె ఇమేజ్‌ను కాస్త డ్యామేజ్ చేశాయి. అదే టైంలో ఆమె ఏకంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పక్కన ఉస్తాద్ భగత్ సింగ్, మహేష్ బాబు పక్కన గుంటూరు కారం సినిమాలకు సైన్ చేసింది.
ఈ రెండు సినిమాలు టాలీవుడ్ లో తన క్రేజ్‌ను అమాంతం మార్చేస్తాయని అమ్మడు ఎన్నో ఆశలు పెట్టుకుంది గుంటూరు కారం అంచనాలు అందుకోలేదు. ఇక మూడేళ్ల క్రితం సైన్ చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ఇప్పటికీ సెట్స్ మీదకు వెళ్లలేదు. గబ్బర్ సింగ్ తర్వాత హరీష్ శంకర్ – పవన్ కాంబినేషన్లో వస్తున్న ప్రాజెక్టు కావడంతో పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రమే కాదు.. టాలీవుడ్ అభిమానులు ఈ సినిమా కోసం ఎదురుగా వెయిట్ చేస్తున్నారు.నాలుగేళ్ల క్రితం మొదలైన ఈ సినిమా పవన్ పొలిటికల్ జర్నీ వల్ల ఆలస్యం అవుతూ వస్తోంది. ఎట్టకేలకు ఇప్పుడు సెట్స్ మీదకు వచ్చి జూన్ నుంచి కొత్త షెడ్యూల్ స్టార్ట్ చేస్తున్నారు. ఈ సినిమా కోసం శ్రీలీల బల్క్ డేట్స్ ఇచ్చింది. ఇటు పవన్ పక్కన అవకాశం వచ్చినందుకు ఆనందపడాలో.. ఈ సినిమా కోసం ఆమె క్రేజీ ప్రాజెక్టులు ఇబ్బందుల్లో పడుతూ ఉండడంతో బాధపడాలో తెలియని పరిస్థితి ఉంది. శ్రీలీల సైఫ్ ఆలీఖాన్ తనయుడు ఇబ్రహీం పక్కన నటించే సినిమా షూటింగ్ చివరి దశకు చేరింది.అయితే కార్తీక్ ఆర్యన్‌తో ఆషీకి 3 సినిమా సెట్స్ మీదకు వెళ్ళింది. ఈ మూవీ ఇప్పటికీ 40 % షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్‌తో కార్తీక్ ఆర్యన్ సినిమా షూటింగ్ వాయిదా పడిందని టాక్. షూటింగ్ వాయిదా పడడంతో ఆ ఎఫెక్ట్ రిలీజ్ డేట్ మీద కూడా పడనుంది. బాలీవుడ్లో రష్మికలాగా పాతుకు పోవాలని ఎప్పటి నుంచో కలలు కంటోన్న శ్రీలీలకు ఇప్పుడు ఉస్తాద్ సడెన్‌గా సెట్స్ మీదకు రావడంతో ఆ ఆశలు నెరవేరాలంటే మరి కొంత కాలం వెయిట్ చేయక తప్పని పరిస్థితి.